

# రైతన్నకు కేసీఆర్ భరోసా



## భూమిపుత్రుడికి నీరా'జనం'



పొలంబాటలో భాగంగా జనగామ జిల్లా దేవరుప్పల మండలం ధరావత్‌తండాకు చేరుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు స్వాగతం పలుకుతున్న రైతులు, ప్రజలు

## అన్నదాతకు అండగా..



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగుపల్లిలో రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకుంటున్న మాజీ సీఎం కేసీఆర్. చిత్రంలో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్



**ఉక్కుపిడికిలి** | జనగామ జిల్లా దేవరుప్పల మండలం ధరావత్‌తండా వద్ద రైతులు, ప్రజలకు అభివాదం చేస్తున్న కేసీఆర్, చిత్రంలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## ఎటు చూసినా ఎండిన పంటలే..



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగుపల్లిలో సాగునీటి కొరతపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు తెలియజేస్తున్న యువ రైతు

## మీరే మాకు దిక్కు



జనగామ జిల్లా దేవరుప్పల మండలం ధరావత్‌తండాలో పంట ఎండిపోయిందంటూ కేసీఆర్‌కు గోడువెళ్లబోసుకుంటున్న రైతు

## ఆదుకోండి సారూ..



జనగామ జిల్లా దేవరుప్పల మండలం ధరావత్‌తండాలో పంట ఎండిపోవడంతో నష్టపోయామని రోదిస్తున్న మహిళా రైతును ఓదార్చుతున్న కేసీఆర్

## భయం వద్దు.. భరోసా నాది



సూర్యాపేట మండలం ఎర్కారానికి చెందిన మహిళా రైతు కొదమగుండ్ల సరోజనమ్మకు భరోసా ఇస్తున్న కేసీఆర్. చిత్రంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీ లింగయ్య యాదవ్



**ఆందోళన పడొద్దు మీకు నేనున్నా** | తుంగతుర్తి మండలం వెలుగుపల్లిలో తమను ఆదుకోవాలని కోరుతున్న రైతులకు నేనున్నానంటూ భరోసా ఇస్తున్న కేసీఆర్, చిత్రంలో ఎంపీ సంతోశ్‌కుమార్



**కష్టమంతా మట్టిపాలు** | సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం వెలుగుపల్లిలో ఎండిపోయిన పంటను కేసీఆర్‌కు చూపిస్తున్న మహిళ



**వెల్లువెత్తిన అభిమానం** | సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో రైతులు, బీఆర్ఎస్ శ్రేణులకు నమస్కరిస్తున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్



**రైతు కోసం రణరంగమే** | ఎండిపోయిన పంటలను పరిశీలించేందుకు జనగామ జిల్లా దేవరుప్పల మండలం ధరావత్ తండాకు వచ్చిన మాజీ సీఎం కేసీఆర్‌ను కలిసేందుకు భారీగా తరలివచ్చిన ప్రజలు, రైతులు.